# పిల్లలందరూ ఒక్కటే!

—తిరుమల శ్రీ

రవిబాబు బడినుంచి వస్తూనే పుస్తకాల సంచి ఓ మూలకు విసిరేసి అమ్మ దగ్గరకు పరుగెత్తాడు

"అమ్మా! పిల్లలందరూ ఒక్కటి కాదా?" అంటూ ప్రశ్నించాడు అమాయకంగా. పదేళ్ళ బాబు హఠాత్తుగా అలా ప్రశ్న చేసేసరికి ఓ క్షణం ఆలోచనలో పడిపోయింది జానకి. బళ్ళో ఏదో జరిగి వుండాలనుకుంది.

"ఏం జరిగింది బాబూ? ఎందుకలా అడుగుతున్నావ్?" అంది ప్రేమగా వాడి తల నిమురుతూ.

"మరేం? అనాధాశ్రమంలో వుంటాడంటానే నా స్నేహితుడు శివం.... ఇవాళ నేను బళ్ళోంచి వస్తూ వాడితో మాట్లాడుతుంటే మా మాస్టారు చూసి నన్ను తిట్టారమ్మా. ఆలాంటి పిల్లలతో స్నేహం చేస్తే చెడిపోతానన్నారు." చెబుతూంటే రవిబాబు కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి.

"అలాగా!" అంది జానకి తెల్లబోతూ.

"చెప్పమ్మా. శివంతో జత కడితే నేను చెడిపోతానా? అసలు అలాంటి పిల్లలతో మాట్లాడనే కూడదన్నారు మాస్టారు.... పిల్లలంతా సమానమేననీ, పెద్దా గొప్పా తేడాలు పిల్లల్లో వుండకూడదనీ, అందరూ కలిసి చక్కగా ఆడుకోవాలనీ ...మరి నాన్నగారూ, నువ్వూ నాతో చెబుతూంటారుగా?"

బాబు అమాయకపు ప్రశ్న. జానకిలో తీవ్రమయిన ఆలోచనలను రేపింది. భావిభారత పౌరులను తీర్చిదిద్దవలసిన బాధ్యత గురువులపైన ఎంతైనా వున్నది కాని, కంచే చేను మేసినట్లు-మంచి నడవడిక నేర్పవలసిన మాస్టర్లే పిల్లల్ని వక్రమార్గం పట్టిస్తే చెప్పేదేముంది? పెద్దలను గౌరవించడము, సాటివారిపైన ప్రేమాదరాలను చూపడము నేర్పవలసిన పంతుళ్ళే పసివాళ్ళను అలా తప్పుదారి పట్టించడం తలచుకుంటే జానకికి ఆగ్రహం కలిగింది. అలాగని బాబుముందు మాస్టారిని చులకన చేయడం పాడికాదని, "మాస్టారు అలా

ఎందుకంటారు బాబూ? ఆయన ఏదో చెబితే, నువ్వింకేదో అర్థం చేసుకుని వుంటావు" అంది సర్దిచెబుతూ.

"నువ్వెప్పుడూ ఇంతే! మాస్టారినే వెనకేసుకుని వస్తావ్" అంటూన్న రవిబాబు తల నిమురుతూ, "వెళ్ళి కాళ్ళూ ముఖం కడుక్కునిరా, తాయిలం పెడతాను" అంటూ ఆ ప్రసక్తిని అంతటితో

ఒకరోజున రవిబాబు బడినుంచి తిరిగివస్తూ ఓ పిల్లలకుక్క కనిపిస్తే తిన్నగా వుండక దానిమీద రాయి విసిరాడు. అది ఓ కుక్కపిల్లకు తగిలింది. తల్లి కుక్కకు కోపంవచ్చి రవిబాబును కరవడానికొచ్చింది. వాడు భయపడి పరుగెత్తాడు. దాంతో కుక్క వాడి వెంట పడింది. అనాథాశ్రమం దగ్గరకు వచ్చే

---

**చిన్నతనం నుంచీ తమ పిల్లల్ని కట్టడిలో ఉంచాలన్న ధ్యేయంతో పక్కపిల్లలతో మాట్లాడనియ్యకుండా, పిల్లల్లో ఐకమత్యాన్ని, ప్రేమను, అభిమానాన్ని, పరోపకారాన్ని ఏర్పడనీయకుండా చేస్తూ తమ పిల్లల్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్న భ్రమలో బడి కొట్టుమిట్టాడుతూ పరోక్షంగా వారికి తీరని అపకారం చేస్తున్న తల్లిదండ్రులకో చురక! చదవండి........**

---

సరికి కుక్క వచ్చి రవిబాబు కాలు పట్టు
ఆపేసి వాణ్ణి అక్కణ్ణుంచి పంపేసింది.

రవిబాబు ఆటలాడుతూ వున్నా వాడి ఆలోచనలు శివం చుట్టూనే తిరుగుతున్నాయి.... శివానికి రవిబాబు వయసే వుంటుంది. రవిబాబు బడికి వెళ్ళే దారిలో వున్న అనాథాశ్రమంలో వుంటున్నాడు శివం. వాళ్ళిద్దరికీ మంచి స్నేహం వుంది. అసలు వాళ్ళ స్నేహం చాలా చిత్రంగా ఏర్పడింది,

కోబోయింది. భయంతో కెవ్వున అరిచి కాలికి గొప్పు తగలడంతో బోర్లాపడిపోయాడు. ఆ సమయంలో అనాథాశ్రమం గేటు లోపల నిలుచుని వీధిలోకి చూస్తూవున్న శివం రాయి తీసి కుక్కను కొట్టాడు. దెబ్బ తగలడంతో అది "కుయ్యో"మని అరుస్తూ రవిబాబును విడిచి తోకముడిచి వెనక్కి పారిపోయింది. శివం గేటు పైనుంచి ఎక్కి వచ్చి నేలమీద పడిపోయిన రవిబాబును,

పైకి లేవదీసి, మన్ను కొట్టుకుపోయిన వాడి దుస్తులు దులిపాడు. మోచేయి మోకాలు కొట్టుకుపోయాయి. రక్తం స్తూంటే తన చొక్కాతో గాయాలకు అంటిన మట్టిని తుడిచాడు.

అదేసమయంలో "శివం!" అంటూ గర్జిస్తూ గేటు తెరుచుకుని అనాధాశ్రమం వార్డెను అక్కడికివచ్చాడు. అనుమతి లేకుండా గేటుదాటి బయటకు వెళ్ళాడని శివాన్ని కొట్టి, చెవులు మెలిపెడుతూ లోపలికి తీసుకుపోయాడు. వాళ్ళు చెప్పేది వినిపించుకోకుండా తనవంక బేల చూపులు చూస్తూ ఏడుస్తూ వెళుతున్న శివాన్ని చూసేసరికి రవిబాబుకు దుఃఖం ముంచుకువచ్చింది. తనకు గాయాలు అయినందుకు కాక, తన మూలంగా శివానికి దెబ్బలు పడ్డాయే అన్నబాధతో ఏడుస్తూనే ఇంటికి చేరుకున్నాడు ఆరోజు.

మర్నాడు సాయంత్రం బడినుంచి తిరిగివస్తూ అనాధాశ్రమందగ్గరకు వచ్చేసరికి రవిబాబుకళ్ళు శివకోసం వెతికాయి. గేటు వెనుకనిలుచుని దైన్యంగా ఏదో పోగొట్టుకున్నవాడిలా బయటకు చూస్తున్న శివాన్ని చూసేసరికి జాలి కలిగింది వాడికి. రవిబాబును చూసి నవ్వాడు శివం. ఆ కుర్రాడి దగ్గరకు వెళ్ళి "పాపం నిన్న నా మూలంగా నీకు దెబ్బలు తగిలాయికదూ!" అన్నాడు రవిబాబు నొచ్చుకుంటూ శివం నవ్వేసి ఫరవాలేదు. నాకది అలవాటే అన్నాడు తల ఎగరేస్తూ. రవిబాబు ఆశ్చర్యపోయాడు. "మీ నాన్నకు కోపం ఎక్కువా? నిన్ను అస్తమానం ఊరికే కొడతాడా?" అని ప్రశ్నించాడు.

అప్పుడే చెప్పాడు శివం-తానొక అనాథననీ. తనకు తల్లీ తండ్రీవున్నారో లేదో తెలియదు. తనలాంటి పిల్లలు అక్కడ ఇంకా ఎందరో వున్నారనీ, ఆ కొట్టిన వాడ్ని వార్డెను అంటారనీ, తమను కనిపెట్టి చూసేది అతనేననీ, తమకంతా ఆశ్రమంలో పనేననీ, బయటకు వెళ్ళనివ్వరనీ, ఎవరితోనూ మాటాడనివ్వడనీ. చదువు సరిగా చెప్పకుండ పిల్లలచేత పనులు చేయిస్తాడనీ, తిండి సరిగా పెట్టడనీ, చీటికిమాటికి ఊరికే కొడుతుంటాడనీ.... ఇంకా చాలా-చాలా

### మానసిక సంక్షోభానికి మూలకారణం జన్యువు

మానసిక సంక్షోభానికి మూలకారణమైన ఒక ప్రోటీనును కాలిఫోర్నియా యూనివర్శిటీ డాక్టర్లు గుర్తించారు. ఈ ప్రోటీనును ఉత్పత్తి చేసే క్రోమోజోమ్లో ఉండే జన్యువును శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ జన్యువు మానసిక సంక్షోభానికి ఎలా కారణమో మరింత లోతుగా పరిశీలిస్తామని ఆ డాక్టర్లు ఒక సైన్సు పత్రికలో ఇటీవల రాశారు. మానసిక సంక్షోభానికి గురైనవారికి గుండెజబ్బులు, మలబద్ధకం మొదలైనవి ఉంటాయని వారంటున్నారు.

### గుండెపోటు భయంలేదు

గుండెపోటు రాకుండా చేసే ఒక కొత్త మందును స్వీడిష్ ప్రభుత్వసంస్థ కబీలిట్రమ్ తయారు చేసింది. స్ట్రెప్టోకెనేస్ అనే ఈ మందు రక్తనాళాలలో ఏర్పడిన ఏ అవరోధాన్నైనా క్షణాల్లో మటుమాయం చేయడమే కాకుండా రక్తం చిక్కదనాన్ని తగ్గించి శరీరంలోని నలుమూలలకు రక్తం సులభంగా ప్రసరించేలా చేస్తుంది. ఈ మందును స్వీడిష్‌లో ప్రయోగించగా 20నుంచి 25 శాతానికి మరణాల రేటు పడిపోయిందట!

విషయాలు చెప్పాడు శివం. అవన్నీ ఆలకించిన రవిబాబుకు శివంమీద విపరీతమయిన జాలివేసింది.... అంతే! ఆనాటినుంచీ శివంతో జత కట్టేశారు రోజూ బడికి వెళ్ళేటప్పుడు అమ్మయిచ్చే తాయిలాలను, అప్పచ్చులను దాచి శివానికి పెట్టేవాడు.

వారి స్నేహం ఎంతగా వృదిచెందిందంటే ఏనాడయినా కనిపించకపోతే ఎంతో తల్లడిల్లిపోయేవారు ఇద్దరూ. ఆవేళకి తిండి సహించేదికాదు వాళ్ళకు.

ఆరోజు రవిబాబు అటునుంచి ఇంటికి తిరిగివచ్చి హోంవర్క్ చేయడం కోసం పుస్తకాలు ముందువేసుకొని కూర్చున్నాడన్నమాటే గాని, వాడి మనసు చదువుమీద లేదు. రెండురోజులలో దీపావళి రాబోతోంది. అమ్మా నాన్న తనకు కొత్త బట్టలు కుట్టిస్తున్నారు. బోలెడు పటాసులు కూడా కొంటారు. కాని.... శివానికి కొత్తబట్టలు ఎవరు కుట్టిస్తారు? ఆ అనాధాశ్రమంలోని పిల్లలందరికీ పటాసులు ఎవరు కొంటారు? అమ్మను అడిగితే....? అమ్మో!....

ఆ సాయంత్రం తన స్నేహితుడు రాజు చెప్పింది గుర్తుకొచ్చిందివాడికి. రాజు నాన్న పటాసులు రెండురోజులు క్రితమే తెచ్చేసాడంట. పెద్ద బుట్టనిండా బోలెడు పటాసులు వున్నాయట రవిబాబు ద్వారా రాజుకూడా శివంతో స్నేహం ఏర్పడింది. శివానికి తాము పటాసులు తీసుకు రాబోయాడట రాజు. వాళ్ళ అమ్మ చూసి బడికి ఎందుకు తీసుకెళతావని అడిగితే శివం సంగతి చెప్పాడట. వాళ్ళమ్మ కోపంతో వాడిచెవినులిమి వీపుమీద రెండు వాయించి పటాసులు లాగేసుకున్నదట. "అడ్డమైన వెధవలతోనూ స్నేహం చేసావంటే చంపేస్తాను" అంటూ తీవ్రంగా మందలించిందంట. వాళ్ళ నాన్నగారితోచెప్పి ఆయన చేత కూడా తిట్టించిందంట రాజును.

దీపావళి సంబరాన్ని శివంతో పంచుకోవాలని వుంది రవిబాబుకు. కాని— రాజు అనుభవం గుర్తుకొచ్చేసరికి భయం కలుగుతోంది. "ఈ పెద్దాళ్ళంతా అంతేనా రవీ! మన వస్తువుల్ని ఎవరికీ ఇవ్వనివ్వరు. అంతా స్వార్థం!" అన్నాడు రాజు ఉక్రోషంతో.

"నేను పటాసులు శివానికి ఇస్తానంటే అమ్మకూడా కొడుతుందా?" లేదు. మా అమ్మ రాజా అమ్మలాగా చెడ్డది కాదు. నేను శివంతో స్నేహం చేస్తున్నట్లు తెలిసే వన్నెప్పుడూ తిట్టలేదు" అనుకున్నాడు రవిబాబు. అయినా, అవిషయం అమ్మను అడగాలంటే జంకుగానే వుంది. "నాన్నగారు పటాసులు తెచ్చాక మెల్లగా అడగొచ్చులే అమ్మను" అనుకున్నాడు.

తెల్లవారితే దీపావళి. ఆవేళ రవి నాన్నగారు ఓ బుట్టెడు రకరకాల పటాసులు తెచ్చారు. కాకరపువ్వొత్తులు, మతాబులు, అటంబాబులు, తుపాకులు. కేపులు... ఓహ్! ఒకటేమిటి, ఎన్నో రకాలు తెచ్చారు. వాటిని చూడగానే ఆనందంతో గంతులు వేసాడు రవిబాబు ఎలాగయినా శివం గురించి అమ్మను అడగాలనుకుంటూనే ఆ రాత్రి నిద్రపోయాడు.

.... తెల్లవారి అమ్మను అడిగాడు రవిబాబు. శివానికికూడా పటాసులు ఇస్తానని. ఒద్దంది అమ్మ. అప్పటికీ చాటుగా కొన్ని తీసుకువెళ్ళబోయాడు. అమ్మ చూసి నాన్నగారితో చెబితే, నాన్నగారు కోపంతో రవిబాబును కొట్టి పటాసులు లాక్కున్నారు....

ఏడుస్తున్న రవిబాబును లేపింది వాళ్ళమ్మ. కళ్ళు తెరచిన రవిబాబు ఆశ్చర్యపోయాడు. "అదంతా కలేనా?" అనుకుంటూ. "ఇవాళ పండుగని మరిచిపోయావేమిట్రా బాబూ? త్వరగా లేచి స్నానం చెయ్యి. కొత్తబట్టలు తొడుక్కుందువుగాని" అంది వాళ్ళమ్మ.

రవిబాబు లేచి తయారవుతున్నాడే గాని వాడి మనసంతా శివంమీదే వుంది. "పాపం, వాడికి అమ్మానాన్న లేరు. వాడికి కొత్తబట్టలు. పటాసులు ఎవరిస్తారు?" అనుకుంటూ ఆలోచిస్తున్నాడు. కల గుర్తుకొచ్చి భయపెడుతోంది వాడ్ని "నాన్నగారు బయటకు వెళ్ళాక మెల్లగా అమ్మను అడగాలి. సాయంత్రంలోపున పటాసులు తీసుకువెళ్ళి శివానికివ్వాలి" అనుకున్నాడు.

"బాబూ! నాన్నగారితో కలిసి బయటకు వెళదాం. త్వరగా తయారవు" అంటూ తొందర చేసింది జానకి.

రవిబాబు తలంటి పోసుకుని కొత్త బట్టలు తొడుక్కున్నాడు

పది గంటలకు ఓ ప్యాకెట్ పట్టుకుని రవిబాబుతో ఎక్కడికో బయలుదేరారు వాళ్ళమ్మ నాన్నాను. "ఎక్కడికి వెళుతున్నావే అమ్మా" అని అడిగాడు వాడు. జవాబివ్వకుండా నవ్వేసి వూరుకుంది జానకి

అనాధాశ్రమం ముందు రిక్షా దిగుతూ ఆశ్చర్యంతో వాళ్ళమ్మ ముఖంలోకి చూశాడు రవిబాబు మళ్ళీ అదే చిరునవ్వు అమ్మ ముఖంలో

ఆశ్రమంలో మానేజర్ ఎదుట కూర్చుని శివానికి కబురు పెట్టారు రవిబాబు అమ్మా నాన్నాను. తెల్లబోయి చూస్తున్నాడు వాడు— శివం అక్కడికి వస్తూనే రవిబాబును చూసి పలకరింపుగా

**గుడ్ల రికార్డు**

సంగ్లిలోని వాన్లెస్ కౌన్సిల్ జూలో ఉంటున్న జలసర్పం ఒకేసారి 49 గుడ్లను పెట్టి సరికొత్త రికార్డును సృష్టించింది. మామూలుగా అయితే నీళ్ళకొయ్యలు 15నుంచి 20 వరకూ గుడ్లను పెడతాయి.

నవ్వాడు. తన వంక భయం భయంగా చూస్తున్న శివాన్ని చూసి చిరునవ్వు నవ్వింది జానకి ప్యాకెట్ విప్పి ఓ జత కొత్త బట్టలు తీసింది రవిబాబు నాన్న మానేజరుతో "ఈ అబ్బాయిని ఇవాల్టికి మా ఇంటికి తీసుకువెళదా మనుకుంటు న్నాము. మా బాబుతోపాటు మా ఇట్లోనే పండుగ చేసుకుంటాడు పీకు మళ్ళీ రేపు ఉదయమే తీసుకొచ్చి అప్పగించేస్తాము. ఈ కొత్త బట్టలు వీడికే మాపండుగ బహుమతి" అన్నాడు కొత్త బట్టలు శివరం చేతికి ఇస్తూ

ఊహించని ఆ సంఘటనకు శివంతో పాటు రవిబాబు కూడా అవాక్కయి శిలాప్రతిమల్లా వుండిపోయారు. శివం వాటిని తీసుకోవడానికి సంశయిస్తూ మానేజర్ వంక భయంగా చూశాడు. "ఫరవాలేదు తీసుకో శివం!" అని ఆవిడ అనడంతో చటుక్కున వాటిని అందుకుని వారికి నమస్కరించాడు శివం.

తన మనసులోని ఆలోచనలను సిగట్టినట్టు వృత్తపటాసులు ఇవ్వడమే కాదు, శివానికి కొత్తబట్టలు సయితం కట్టించివాడ్ని పండుగకు ఇంటికే తీసుకురాబోతున్నారు. అమ్మా, నాన్నను ... రవిబాబు ఆనందానికి మేరలేకపోయింది. వాళ్ళు దేవుళ్ళలా కనిపించారు వాడికి. "అమ్మా!" అంటూ ఆనందం పట్టలేక తల్లిని కౌగలించుకుని ముద్దులు పెట్టేసు కున్నాడు.

"కొత్త బట్టలు తొడుక్కుని వచ్చి పిళ్ళకు చూపించు శివం!" అని మేనేజర్ చెప్పటంతో లోపలికి వెళ్ళి ఓ క్షణంలో కొత్తబట్టలు తొడుక్కుని వచ్చాడు శివం. వాడి ముఖం ఆనందంతో మెరిసి పోతోంది. వాడి వదనంలోని వెలుగును చూసి రవిబాబుతో పాటు అతని తల్లిదం డ్రులు కూడా ఎంతో సంతోషించారు.

"మీ సహృదయతను ఎలా కొని యాడాలో తెలీడం లేదు నాకు మీలాగే ప్రతి ఒక్కరూ ఈ ఆశ్రమంలోని ఒక్కో పిలనో పిల్లడినో పండుగరోజు న ఓ జత కొత్తబట్టలు కుట్టించి, వాళ్ళ ను సంతోషపెట్ట గలిగితే ఎంత బావుం డును? తాము అనాధలం అన్న భావం ఈ పసి వాళ్ళలో మాసిపోయి, ఏందు మనుష్యులుగా తయారుకాగలరు. దుర దృష్టవంతులైన ఈ పసి పావలలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడమే కాక, సంఘానికి ఎంత మేలు చేసిన వాళ్ళవుతారు" అంది మానేజర్ చెమర్చి న కన్నులను అద్దుకుంటూ

ఆనందంతో చేయీ చేయీ పట్టుకుని బయటకు నడుస్తున్న రవిబాబు శివం లను చూస్తూ తృప్తిగా నిట్టూర్చి మేనేజర్ దగ్గర సెలవు తీసుకున్నారు, జానకి దంపతులు. ★

జయశ్రీ